# మత్తు పదార్థాలపై ఉక్కు పాదం

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



8లో


వరంగల్ వాయిస్


www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 167 ఆదివారం | 27 బుధవారం 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


# 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం





- గ్రూప్ 2పై అధికారులతో చర్చించి నిర్ణయం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- మేడిగడ్డపై ప్రారంభమైన విచారణ
- అప్పులకుప్పను చేసి... ఖాళీ బిందెలు ఇచ్చారు
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిరుద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర మంత్రులతో కలిసి బుధవారం ఉదయం సచివాలయంలో అభయ హస్తం పేరిట రూపొందించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాలు, ప్రజాపాలన లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ చైర్మన్ లేకుండా పరీక్షల పక్రియ జరగదన్నారు. టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారని గుర్తు చేశారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డును ఏర్పాటు చేసి చైర్మన్, సభ్యులను నియమిస్తామని ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. గ్రూప్-2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



8లో

## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

మేయర్ గుండు సుధారాణి

నాలుగు ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం

# అర్హులందరికీ కేంద్ర సంక్షేమ పథకాలు



8లో..

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ
- గ్రేటర్‌లో ఘనంగా ప్రారంభమైన యాత్ర

బుధవారం 27, డిసెంబర్ 2023
www.warangalvoice.net

# 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం



**గ్రూప్ 2పై అధికారులతో చర్చించి నిర్ణయం**

**రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ**

**మేడిగడ్డపై ప్రారంభమైన విచారణ**

**మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి**

**అభయహస్తం దరఖాస్తు..లోగో విడుదల**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజలకు దూరంగా గడీల మధ్య జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచిందన్నారు. అప్పులకుప్పను చేసి...ఖాళీ బిందెలు ఇచ్చారన్నారు. బుధవారం ఉదయం సచివాలయంలో అభయ హస్తం పేరిట రూపొందించిన ప్రజాపాలన లోగోను ఆయన ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర మంత్రుల సమక్షంలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాన్ని విడుదల చేశారు. ఈ నెల 28నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కృషి చేస్తోందని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు బంధు పథకం డబ్బులు జమ అవుతాయని స్పష్టం చేశారు. గతంలో నాలుగు నెలలపాటు వేస్తూ వచ్చారని.. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన మొదలుపెట్టారని.. ఇప్పుడు గత పాలకులకంటే ముందుగానే డిసెంబర్ 20వ తేదీ నుంచి నిధులు జమ చేస్తూ వస్తున్నట్లు వివరించారు. వరంగల్ కు రావాల్సిన సైనిక్ స్కూల్ ఎందుకు ఆగిందో బీఆర్ఎస్ వాళ్లే చెప్పాలన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని నిలదీయలేని వారు ఇవాళ విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## నిరంతర ప్రక్రియ..

రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ఏడు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటే వారందికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు వందకు వంద శాతం పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మేం అసెంబ్లీలో వాస్తవాలే చెప్పామని గుర్తు చేశారు. అయితే అసెంబ్లీలో బావ బామర్థుల ఆరాటమే అందరికీ కనిపించిదన్నారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబడతామన్న ధీమా వ్యక్తం చేశారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం..

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటాం. దీనిపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు. వారికి ఏ విధంగా సాయం అందించవచ్చో త్వరలోనే ప్రకటిస్తామన్నారు. నిధులు దుర్వినియోగం కాకుండా అరికడితే ఆ నిధులు పథకాలకు ఉపయోగపడుతాయాని రేవంత్ రెడ్డి తెలిపారు.




## ఖాళీ బిందెలే దిక్కయ్యాయి..

మేం లంకె బిందెలు అని వస్తే.. ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయన్నారు. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం ఊడ్చుకుని వెళ్లిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం.. అన్ని ఖాతాలను ఖాళీ చేసి వెళ్లాడన్నారు. ఇప్పుడు అంతా సెట్ రైట్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదని ఆరోపించారు. ప్రజావాణిలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే అందుకు ఉదాహరణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు మోయలేని భారాన్ని గత పదేళ్లలో మోశారన్నారు. ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీల అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు తమ విరీద మరింత విశ్వాసం కలుగుతుందన్నారు.

## సెక్రటేరియెట్‌లో మీడియా సెంటర్..

ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో ఎవరి తెలియదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. సచివాలయం లోపల మీడియా సమావేశం ఏర్పాటు చేసుకోవచ్చని ఎవరైనా ఊహించారా అని ప్రశ్నించారు. ఇక మీదట సెక్రటేరియెట్‌లో మీడియా సెంటర్ ఉంటుందన్నారు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. గతంలో ఎల్ అండ్ టి కట్టిన భవనాలు ఇక్కడ ఉండేవని, ఈ భవనాలను ఏ ఆస్పత్రికో ఉపయోగించి, మరోచోట సచివాలయం కట్టి ఉంటే నిధులు ఆదా అయ్యేవన్నారు. ఇలా ఎందుకు కట్టారో తెలియంది కాదన్నారు.

## మేడిగడ్డపై విచారణ..

మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోందని, విచారణ తర్వాత ఎల్ అండ్ టీ, అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే బీఆర్ ఎస్ ప్రభుత్వం అప్పుల కంటే ఆస్తులను సృష్టించి.. రాష్ట్రానికి అందించామని చెబుతోందని విమర్శించారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలువగా బాధిత మహిళకు ఆయన లక్ష సాయం అందించారన్నారు. కేటీఆర్ తన లక్ష కోట్ల దోపిడీలోనుంచి లక్ష రూపాయలు సహాయం చేసేలా చేశామన్నారు. త్వరలో మిగిలిన లక్షల కోట్ల రూపాయలను కూడా కక్కించే పరిస్థితి తీసుకొస్తామన్నారు. గత పాలకుల అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు.

## కొత్త బండ్లు వద్దు..

కాన్వాయ్ కోసం నేను కొత్త బండ్లు కొనను.. ఖర్చు పెట్టను అని ముందుగానే అధికారులకు చెప్పానని, పాతబండ్లనే రిపేర్ చేసి, అడ్జెస్ట్ చేసి ఇవ్వాలంటూ అధికారులకు సూచించానన్నారు. అయితే.. నేను సీఎం అయిన 10 రోజుల తర్వాత ఒక విషయం తెలిసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 22 కొత్త ల్యాండ్ క్రూజర్లు కొని విజయవాడలో దాచి పెట్టారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఓ అధికారి వచ్చి నాతో చెప్పాడని వెల్లడించారు. ముచ్చటగా మూడో సారి బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయగానే వీటిని తీసుకొద్దామనుకున్నారని విమర్శించారు. ఒక బండికి సుమారు రూ.3కోట్ల వరకు ఖర్చు అవుతుందని, బుల్లెట్ ప్రూఫ్ చేయిస్తే.. ఇంకొంచెం ఎక్కువ ఖర్చు అవుతుందన్నారు. వీటి మొత్తం ఖర్చు సుమారు రూ.100కోట్ల వరకు ఉంటుందన్నారు. వందల వాహనాలు ఉన్నప్పుడు కొత్తవి కొనడం అవసరమా అని ప్రశ్నించారు. ఇలాంటివి కేసీఆర్ సృష్టించిన సంపద అని ఎద్దేవా చేశారు. 22 కొత్త ల్యాండ్ క్రూజర్ వాహనాలు ప్రభుత్వ ఆస్తి అని తప్పనిసరిగా వాటిని తీసుకుంటామని స్పష్టం చేశారు.

## 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ..

డిసెంబరు 28 నుంచి గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డుల్లో ఐదు పథకాలకు మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తాం. ఎనిమిది పనిదినాల్లో గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. జనవరి 7లోపు లబ్దిదారుల వివరాలు సేకరించేందుకు యత్నిస్తున్నాం. అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి న్యాయం చేసేందుకు యత్నిస్తుంది. ప్రతి మండలానికి తహసీల్దార్ బాధ్యత వహిస్తారు. ప్రతి అధికారి రోజూ రెండు గ్రామాలను సందర్శిస్తారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావిస్తోందని అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో రెండు గ్రూపులుంటాయని.. ఒకటి..ఎండీవో..మరొకటి ఎమ్మార్వో అని చెప్పారు. గ్రామసభల్లో మహిళలకు, పురుషులకు సపరేట్ కౌంటర్లు ఉంటాయని తెలిపారు. గ్రామసభల్లో దరఖాస్తు పెట్టుకోలేని వాళ్లు తహసీల్దార్, పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా సంక్షేమ పథకాలను సమాజంలో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన, ప్రజల భాగస్వామ్యం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం " వికసిత భారత్ సంకల్ప్ యాత్ర" అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. దేశంలోని అన్ని జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మీదుగా సాగుతున్న ఈ యాత్రలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం సర్కిల్ లో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు గంట రవి, ఉప అధ్యక్షుడు పిట్టల కిరణ్, ప్రధాన కార్యదర్శులు గడిపాల్లి రాజేశ్వరావు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కందిమళ్ళ మహేష్, మంద శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా వార్డు సభలు నిర్వహించాలి

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమర్థవంతంగా వార్డు సభలు నిర్వహించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. బుధవారం వరంగల్ ఐఎంఏ హాల్ లో బల్దియా అధికారులకు సిబ్బందికి వార్డు సభల సమర్థ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని పటిష్ఠ నిర్వహణకు తగు సూచనలు చేశారు. గురువారం హనుమకొండ పరిధిలోని 4 వ వార్డు యాదవ నగర్ కమ్యూనిటీ హాల్, 1 వ వార్డు గుండ్ల సింగారంలోని జీపీ ఆఫీస్, 5 వ వార్డులోని కొత్త రాజు కమ్యూనిటీ హాల్, వరంగల్ పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, 11 వ డివిజన్ బల్దియా ఇండోర్ స్టేడియం, 12 వ డివిజన్ దేశాయిపేటలోని షాది ఖానా, 13 వ డివిజన్ శాంతి నగర్ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# క్లిష్టతరమైన కాన్పులపై డీఎంహెచ్ఓ సమీక్ష

**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశం మేరకు జిల్లా ఆసుపత్రి ములుగు సూపరిండెంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరు నాగారం సూపర్ డెంట్ లు క్లిష్టతరమైన కాన్పులపై రివ్యూ, మాతా శిశు సంరక్షణ పోర్టల్ పై అప్డేట్స్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు, జిల్లా ఆస్పత్రి సూపర్ డెంట్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సేవలు మెరుగుపరచాలని, నైపుణ్యమైన సేవలు నిరంతరం దించాలని, తద్వారా మాతృ మరణాలు,శిశు మరణాలు తగ్గించవచ్చునని, తల్లి బిడ్డల ఆరోగ్యం కాపాడవచ్చునని తెలిపారు. గర్భిణీ స్త్రీలను త్వరితగతంగా రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని, వారికి వెంటనే అవసరమైన సేవలు అందించాలని, వాటన్నింటినీ ఎంసీహెచ్ పోర్టల్ లో పొందుపరచాలని తెలిపారు. క్లిష్టతరమైన కాన్పులపై గర్భిణీ స్త్రీలకు ఇచ్చు సేవలపై ప్రత్యేకమైన దృష్టి ఉంచాలని కోరారు. ఇంతకుముందు కాన్పు కొరకు ఆపరేషన్ చేయించుకున్న పేషంట్ల పట్ల, బాలింత రోగవ ఎక్లామ్షియా ఉన్న వారి పట్ల, కాన్పులో రక్తస్రావం, షుగర్ వ్యాధి కలవారికి, కవలలకు జన్మనిచ్చిన వారికి, రక్తహీనత ఉన్నవారికి, రెండు కాన్పుల కంటే ఎక్కువ కాన్పులు అయినవారు, వీరికి నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ప్రసవం తర్వాత నెల రోజుల వరకు తల్లి బిడ్డ క్షేమం కోసం ఇచ్చు సేవల గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్లాసంటా ప్రీవియా, మాయ పిండానికి అడ్డంగా ఉండి అధిక రక్తస్రావం జరిగే ప్రమాదం ఉన్నందున దాన్ని త్వరగా గుర్తించాలని, పై ఆసుపత్రులకు వారిని పంపించాలని, వాటికోసం తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించాలని, ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని, ఇవి బిడ్డను కాపాడుతాయని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ మాతా శిశు సంరక్షణ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ కిట్ పోర్టల్ ప్రస్తుతం ఎంసీహెచ్ పోర్టల్ గా మారిందని తెలిపారు. ప్రసవం తర్వాత ఇచ్చు సేవలు వాటికి సంబంధించిన వివరాలను, ఎంసీహెచ్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు దీన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరునాగరం సూపర్ డెంట్, డాక్టర్ గౌతమ్ వైద్యాధికారి, జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతయ్య, మాతా, శిశు సంరక్షణ మానిటరింగ్ సూపర్వైజర్ భాస్కర్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్టల్ సమస్యలపై వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ హాస్టళ్ల సమస్యలపై ఏబీవీపీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్లకు వినతి పత్రం అందజేశారు. హాస్టళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, అదే విధంగా హాస్టళ్లలో నాణ్యతతో కూడిన భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో వెంటనే పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని, హాస్టల్లో గదులలో శుభ్రం లేక విద్యార్థులు రోగాలు గురవుతున్నారని మండిపడ్డారు. ఏ హాస్టల్లో చూసిన ఆహారం బాగా లేక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాళ్లపెల్లి అరుణ్, కార్యకర్తలు శ్రీనివాస్, హరిచరణ్ పాల్గొన్నారు.

## నెట్ బాల్ చాంపియన్ షిప్‌కు ఎంపిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 30 నుంచి జనవరి 2 వరకు నల్గొండ జిల్లాలో జరగనున్న 6వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ నెట్ బాల్ చాంపియన్ షిప్ లో పాల్గొనే బాలబాలికల ఎంపికలు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి సుమారు 300మంది క్రీడకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహ్మద్ అజీజ్ ఖాన్, ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బిన్నీ లక్ష్మణ్, క్రీడలలో గెలుపోటములను క్రీడా స్ఫూర్తి తో స్వీకరించాలని అని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసగించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల సృజన్ కాంత్, ప్రధాన కార్యదర్శి సూర్యారావు, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లిల్లీ ఫ్లోరెన్స్, ఉపాధ్యక్షులు జూలూరి రంజిత్ గౌడ్, కార్తీక్ సింగ్, రంజిత్, సాజిద్ పాష, ఫయాజ్, అల్తాఫ్, హాసన్, కోచ్ లు వెంకటేష్, రాకేష్, అఖిల్, రఘు, రాజు, సాయి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోండి



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలను ఉద్దేశించి ఆరు గ్యారెంటీ పథకాలను అందరికీ లబ్ధి చేకూరేలా రేపటి నుంచి జనవరి 6 వరకు గ్రామ సభల ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అధికారులచే అర్హులైన పేద ప్రజలకు ఈ ప్రతి స్కీమును ప్రతి ఒక్క కుటుంబంలోని సభ్యులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సోనియా గాంధీ ఎన్నికల ముందు హామీలు ఇవ్వడమే కాకుండా నెరవేర్చే విధంగా ఈ ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా చేస్తున్న రేవంత్ రెడ్డి "ప్రజా పాలన' పేరుతో ఆరు గ్యారెంటీ స్కీములను అర్హులైన వారికి అవగాహన కల్పించి, లబ్ధి చేకూర్చేలా ముందకు వెళతామని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబాలలో వెలుగు పొందేలా ఈ ఆరు గ్యారెంటీ పథకాలు దోహదపడతాయన్నారు. అలాగే అధికారులు కూడా అర్హులైన వారిని గుర్తించి పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రేపటి నుంచి జరగబోయే కార్యక్రమానికి దగ్గరుండి ప్రజలకు సహకరించే విధంగా పనిచేయాలని కోరుకుంటున్నానన్నారు.

## హెూంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, మామునూరు :** టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న వి.రాజ్‌కుమార్ (హెచ్‌జీ629) ఆత్మహత్య చేసుకొని మరణించాడు. ఈ సందర్భంగా మామునూరు నాలుగో బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అందరూ కలిసి మొత్తం రూ.231,750లను హెూంగార్డ్ వి.రాజ్ కుమార్ భార్య దీపికకు రూ. 31750 నగదు రూపంలో, కుమార్తె లక్ష్మీప్రసన్న పేరున రూ.1,00,000, కుమారుడు ధనుష్ పేరున 1,00,000 బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ చెక్కులను రాజ్ కుమార్ కుటుంబానికి బుధవారం నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ బాధిత హెూంగార్డ్ కుటుంబానికి పోలీస్ శాఖ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని, ధైర్యంగా జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు శోభన్, రమేష్, దయాశీల, చంద్రన్న, పురుషోత్తం రెడ్డి, రాజకుమార్, అశోక్, ఆర్ఎస్ఐ సోమయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుబంధును వెంటనే విడుదల చేయాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతులు యాసంగి సాగు కోసం సమాయత్తమవుతున్న తరుణంలో రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నా రైతులకు వెంటనే వారి అకౌంట్లలో రైతుబంధు జమ చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే నిధుల విడుదలకు అప్పటి ప్రభుత్వం ఏర్పాట్లు చేయగా, ఎన్నికల కమిషన్ నిబంధనలు ఆటంకంగా మారి రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ కాలేదు. ఈ నెల 3న ఓట్ల లెక్కింపు పూర్తయి ఫలితాలు ప్రకటించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో ఈ సీజన్‌కు గతంలో మాదిరిగానే రైతుబంధు సహాయాన్ని అందించి వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా పథకం కింద సహాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే ప్రజాపాలన గ్రామ సభల్లో రైతు భరోసా దరఖాస్తులు తీసుకోవాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. దీంతో త్వరలోనే యాసంగి సీజన్ కోసం రైతుబంధు సహాయం అందుతుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎకరాకు 5వేల రూపాయల చొప్పున అందించే ఈ సాయంతో రైతులు ఎరువులు విత్తనాలు ఖరీదు చేసుకుని సాగును ప్రారంభిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తికాగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇప్పటివరకు చెల్లింపు చేయకపోవడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితులలో పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. రైతు ప్రభుత్వంలో ఎదురుచూపు లేకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# అందరూ కలసికట్టుగా పని చేయాలి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** జఫర్ గడ్ మండలం జఫర్ గడ్ గ్రామంలో మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం, కృతజ్ఞత సభ బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరిమాట్లాడుతూ గ్రామాల వారీగా ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు అందరం కలసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను కట్టుదిట్టంగా నిర్వహించాలి




## అదనపు కలెక్టర్ పి.శ్రీజ

**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్, ఆర్ డీఓ కే.సత్య పాల్ రెడ్డిలతో కలిసి ప్రజాపాలన గ్రామసభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, గ్రామ సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ ఆధ్వర్యంలో నాలుగు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజు ప్రతి బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూల్లో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన సభలలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు ముందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలని అన్నారు. గ్రామసభల నిర్వహణకు సంబంధించిన షెడ్యూలు అందించడం జరుగుతుందని, మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులు ముందస్తుగా దరఖాస్తు ఫారం నింపుకొని గ్రామ సభకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామసభ నిర్వహణపై డప్పు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాపాలన సభ నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని త్రాగునీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు ఏర్పాటు చేయాలని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని, ఆధార్, రేషన్ కార్డు జత చేసేలా చూడాలని అన్నారు. గ్రామసభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద క్యూలైన్ విధానం పాటించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన దరఖాస్తు ఫారంలు మండలాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజాపాలన సభలలో తీసుకునే దరఖాస్తులను ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని, దరఖాస్తుదారుడికి రశీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ వెంకయ్య, మండల ప్రత్యేక అధికారులు, తహశీదార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జీడబ్ల్యూఎంసీలో జరిగిన 35 నుంచి 60ఏళ్ల లోపు జిల్లా పురుషుల షటిల్ బ్యాడ్మింటన్ లో వివిధ ఈవెంట్లలో పదకొండు స్థానాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొంది షీల్డు అందుకోవడం జరిగింది. గెలుపొందిన జేఎన్ఎస్ క్రీడాకారులను బుధవారం హనుమకొండ జేఎన్ఎస్‌లో టీబీఏ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. టీబీఏ జేఎన్ఎస్ పక్షాన బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కామద్రి పవన్, గడ్డం కేశవమూర్తి, తమ్మడపల్లి రాజు, వేణు, పోరిక విజయ్‌కుమార్, కే శ్రీనివాస్, బాలక్రుష్ణ, సుధాకర్, మహేందర్, క్రిష్ణ, ప్రభాకర్‌రావు, డాక్టర్ రవికుమార్, సంపత్, రాజు జూనియర్ కోచ్, డాక్టర్ శ్రీధర్ శశి, మధు, రాజుయాదవ్ బుర్ర సుధాకర్ , సతీష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి , బుచ్చిరెడ్డి, నవీన్‌రెడ్డి , మహేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, ప్రేమ్, హరిక్రిష్ణ, కూరపాటి రమేశ్ కోచ్ ల ద్వారా అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్‌లో కూరపాటి రమేశ్ ద్వారా షటిల్ కోచింగ్ తీసుకొని రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందడం మనందరికీ, జేఎన్ఎస్ కు గర్వకారణమని అన్నారు. ఎంతోమంది అకాడమీ ద్వారా కోచింగ్ పొందిన కోచ్‌ల తద్వారా తర్ఫీదు తీసుకున్న క్రీడాకారులను ఓడించడం మామూలు విషయం కాదన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో షటిల్ క్రీడలో పాల్గొని విజయాలు సాధించి హనుమకొండ, వరంగల్ కు పేరు ప్రతిష్టలు సంపాదించగలరని క్రీడాకారులను బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడుతూ అభినందనలు తెలిపారు. అనంతరం కోచ్ కూరపాటి రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీఏ జేఎన్ఎస్ షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# కష్టపడిన్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు గురువారం నుంచి చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా నిరుపేదలకు అండగా ఉండండని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గిసుగొండ మండల వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 15,16 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల, డివిజన్ బూత్ స్థాయి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో బుధవారం పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలపై గ్రామ, డివిజన్ బూత్ ల వారీగా ఆయన సమీక్షించారు. ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా చేయుటపై చర్చించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త నా గెలుపు కోసం కష్టపడి పని చేశారని, తన గెలుపు కార్యకర్తలదేనిని, కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటాన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, పార్లమెంట్ ఎన్నికలలో కూడా సమిష్టిగా పనిచేసి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామని, మిగతా హామీలను అమలు చేయడానికి గురువారం నుంచి చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దగ్గర ఉండి వారిచే దరఖాస్తులు ఇప్పించి నిరుపేదలకు అండగా ఉండాలని రేవూరి కోరారు.

# ఎమ్మెల్యే నాగరాజుకు కార్పొరేటర్ వినతి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జీడబ్ల్యూఎంసీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒక లేఖ అందజేశారు. ముఖ్యంగా హసణ్ పర్తి పోలీస్ స్టేషన్ నుంచి ఎల్లాపూర్ బస్టాండ్ వరకు సెంట్రల్ లైటింగ్ విధానాన్ని ఏర్పాటు చేయాలని అందులో కోరారు. అలాగే హసన్ పర్తి లో కులానికి ఒక్క శ్మశాన వాటిక ఉందని, ఉమ్మడి శ్మశాన వాటిక పనులను వేగవంతం చేయాలన్నారు. ఆర్టీసీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించాలని, టెండరై ఉండి నిర్మాణం కానీ పనులు వేగవంతం చేయాలని, ప్రతి కార్పొరేటర్ కు ఒక సంవత్సరానికి రూ. 55లక్షల అభివృద్ధి పనులు ఇచ్చి ఇంతవరకు మళ్లీ నిధులు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు తప్పకుండా కార్పొరేటర్లకు నిధులు కేటాయించాలని, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ఆ లేఖలో ఎమ్మెల్యేను కోరారు. తన వినతిని ఎమ్మెల్యే పరిశీలించి హసన్‌పర్తి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ మెకానిక్ ఓనపాకల సదానందం (45), బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ కార్యదర్శి బట్టు రవి గారి తల్లి బట్టు లక్ష్మి (80) బుధవారం ఉదయం అకాల మరణం చెందగా పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఓనపాకల సదానం, బట్టు లక్ష్మీ పార్థీవదేహాలను సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షులు డాక్టర్.మడికొండ శ్రీను పరామర్శించారు. ఆయన వెంట మల్లక్కపేట సర్పంచ్ దూమల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బండి రవి ముదిరాజ్, దొమ్మటి రమేష్, దొమ్మటి బాబు, దాసు, ఆనందం, బొజ్జం సాయి, పరకాల పట్టణ 18వ వార్డు కౌన్సిలర్ ఏకు రాజు, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు ఏకు రఘుపతి, బొట్ల నరేష్, ఎకు ఈశ్వర్, ఎకు కృష్ణ, ఎకు సురేష్, ఈశ్వరమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు బీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి బట్టు రవి తల్లి బట్టు లక్ష్మి బుధవారం ఉదయం అకాల మరణం చెందగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి లక్ష్మి పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఏకు రాజు, బీఆర్ఎస్ నాయకులు ఏకు రఘుపతి, ఏకు నవీన్, ఏకు అన్వేష్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్య సహకార సంఘం అడహక్ కమిటీ ఎన్నిక

## హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మల్లేశం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా మత్స్య సహకార సంఘం అడహక్ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం అలంకార్ కాకతీయ కాలనీలోని గంగా పుత్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మత్స్య సహకార సంఘం నూతన అడహక్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా బూస మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో బూస మల్లేశం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, మూడు పర్యాయాలు అధ్యక్షుడిగా, మూడు పర్యాయాలు పర్సన్ ఇంచార్జి బూస మల్లేశం పనిచేశారు. అలాగే ప్రమోటర్లుగా –శీలం పృథ్వీ, రాంబాబు, జగదీష్ , మొగిలి, పల్లె పోయిన శ్రీనివాస్, భయ్యా తిరుపతి, గండి రాజమౌళి, దువా నవీన్, సుధాకర్, సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరై మాట్లాడుతూ మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా మత్స్యశాఖ అధికారిని విజయ భారతి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వేదపాఠశాలకు బీరువాలు అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ ప్రతివాది భయంకర అప్పన్ కృష్ణమాచార్య చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్, వరంగల్ వారు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా శ్రీ భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం (వేదపాఠశాల)కు విద్యార్థుల నిత్యావసరాల సౌకర్యార్థం ఆరు బీరువాలు కార్యనిర్వహణాధికారి శ్రీమతి శేషుభారతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్.సుధ, డాక్టర్.హరిణి, జ్యోతిర్మయి, దిడ్డిగ రమేశ్, సునీత, శ్వేత రంగనాథ్, సుధ, లక్ష్మి, వేదపాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య తెలుగు కళాకారిణికి సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్. ఎ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ లోని తాడేపల్లిగూడెంలో జరిగిన తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు గోపాలపురానికి చెందిన చాగంటి మంజులకు ట్రస్ట్ చే ఘనంగా సన్మానించారు. కళాకారులను, కవులను ప్రోత్సహించడం పురాతన కాలం నుంచి రాజులు వీరిని పోషించేవారు. వీరి ద్వారా మానసిక ఉత్తేజాన్ని, ఆహ్లాదకరమైనటువంటి మనసును కలిగింపజేస్తాయని వారు అన్నారు. గోపాల్ పురానికి చెందిన చాగంటి మంజుల ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక సాహిత్య కళా ఉత్సవాలు 1200 మంది కవులు, కళాకారులు 33 గంటల 33 నిమిషాల 33 సెకండ్ల తో జరిగిన కార్యక్రమం ఐదు ప్రపంచ రికార్డు చాగంటి మంజుల సాధించిన కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆయా రికార్డ్స్ లో తన పేరు నమోదైన సందర్భంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ తో పాటు ట్రస్టీ ఏ.భారతి, కోఆర్డినేటర్ వారణాసి మోహన్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, శ్రవణ్ కుమార్, యుగంధర్, ఉపాధ్యాయురాలు సుమలత తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో ఎస్సైల బదిలీలు




**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లాలో 8మంది ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వారిని బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మరిపెడలో విధులు నిర్వహించిన జీనత్ గార్లకు, మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తహెర్ బాబా మరిపెడ ఎస్సై గా, సిరోల్‌లో ఎస్సైగా విజయ్ రామ్ కుమార్, గూడూరు సెకండ్ ఎస్సైగా ఆర్.ప్రవళిక, మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా కరుణాకర్, సెకండ్ ఎస్సైగా శివలు పోలీస్ స్టేషన్ల కు బదిలీ అయ్యారు. మరికొందరు హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. మరిపెడ ఎస్సైగా తహెర్ బాబా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల (గ్రామీణ వైద్యులు)కు ప్రభుత్వ గుర్తింపు అందించే వరకు గ్రామీణ వైద్యులు సంఘటితంగా ఉండి ఉద్యమించాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తొర్రూర్ మండల కేంద్రంలోని ఎస్సార్ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షుడు సింగారపు భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న, జిల్లా కోశాధికారి బి.వీరన్నలు హాజరై తొర్రూరు మండల ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల సమక్షంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ తొర్రూరు మండల గౌరవ అధ్యక్షుడిగా ఎస్ భీమయ్య, అధ్యక్షుడిగా ధర్మారపు హనుమంతు, కార్యదర్శిగా శీలం రవీందర్, కోశాధికారిగా బైరు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా జి రాజమౌళి, జి వెంకటేష్, ఎం యాకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్నెం వెంకన్నలను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ల్యాబ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పెద్ది అనిల్, ప్రైవేట్ హాస్పిటల్ కాంపౌండర్స్ యూనియన్ సభ్యులుగా ఎండి నజీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనపురపు వెంకన్న మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర రిజిస్ట్రేషన్ సంఘం మనదని, ఎవరి మాయమాటలు నమ్మి మరో సంఘం ఉందని చెబుతున్న వారి మాటలు నమ్మవద్దని అన్నారు. రెండు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా సేవలందించిన సింగారపు భీమయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించి రాబోయే రోజుల్లో గౌరవ అధ్యక్షుడిగా కూడా సంఘానికి సంఘ సభ్యులకు అండదండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని భీమయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 75మంది వరకు పాల్గొనడం జరిగిందని, ప్రతి ఒక్కరు సంఘటితంగా ఉండాలన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా కమిటీ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యను పరిష్కరించేంత వరకు నూతన కమిటీ కృషి చేయాలని, నూతన కమిటీకి సూచించి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. మన సమావేశం నిర్వహించుకోవడానికి మీటింగ్ హాల్ ఏర్పాటుచేసిన ఎస్సార్ హాస్పిటల్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

## ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, స్పోర్ట్స్ :** తెలంగాణ పారా అథ్లెటిక్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 6వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి దివ్యాంగుల క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ పురుష, మహిళా క్రీడాకారులు 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 1500 మీటర్స్, 5000 మీటర్స్ రన్నింగ్ షాట్ పుట్ జవేలిన్ త్రో, లాంగ్ జంప్ క్రీడలలో 350మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దీనిలో ప్రతిభ కనబరిచిన వారిని పనాజి గోవాలో జరిగే 22వ జాతీయ పారా క్రీడలను ఎంపిక చేయడం జరుగుతుంది, 33 జిల్లాల దివ్యంగుల క్రీడాకారులను తన నియోజకవర్గ ప్రాంగణంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉందని, వారిలో మనోధైర్యాన్ని ఆలోచన శక్తిని చూసి, సంభ్రమాచార్యాలకు గురయ్యానని నాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసియా పారా అథ్లెటిక్ 400మీటర్స్ విభాగంలో విజయం సాధించిన జీవన్, జే.దీప్తి, ఇంటర్నేషనల్ క్రీడాకారులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించారు. బుధవారం జరిగిన అథ్లెటిక్ క్రీడలలో విజయం సాధించిన వారికి ప్రతిభ ప్రశంసా పత్రాలను, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంఘం చైర్మన్ ముత్తినేని వీరయ్య, పాల్గొన్నారు.

## కుడితి ఉపేందర్ రెడ్డికి సన్మానం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మండలంలోని గుండెపుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములై పదోన్నతిపై మెదక్ జిల్లా జడ్పీఎస్ఎస్ రంగంపేట పాఠశాలకు వెళ్లిన కుడితి ఉపేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సీహెచ్ మురళి కృష్ణ ఆయన సేవలను కొనియాడారు. బదిలీ, పదోన్నతిపై వెళ్లిన పూర్వపు ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్రెడ్డి నడిపించిన అభివృద్ధి బాటలోనే తాను పాఠశాల నడిపిస్తానని అన్నారు. 2001సంవత్సరంలో కుడితి ఉపేందర్ రెడ్డి రాక మునుపు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో రెండు తరగతులు మాత్రమే ఉండేవి. నేడు ఆయన పాఠశాలకు వచ్చిన తర్వాత రెండు అంతస్తుల భవనం, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్, డయాస్, పచ్చని మొక్కలతో పాఠశాల వాతావరణ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కుడితి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ పనిచేసేంతకాలం గ్రామస్తులు మంచి సహాయ సహకారాలు అందించారని, వారి సహాయ సహకారాలను ఎప్పటికి మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు స్వప్న, కవిత గ్రామస్తులు సూరబోయిన ఉప్పలయ్య, రేఖ శ్రీను, పెద్దపులి శీను, లింగాల మహేష్ గౌడ్, బోడపట్ల సతీష్, బింగి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు సరోజ, కల్పన, దత్త ప్రసాద్, రవి, పవన్, శ్రీను, రాజు, మహేశ్వరి నామ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్ విడదల



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేసామని ఎంపీడీఓ చలపతి, ఎమ్మార్వో నాగ భవానీ, స్పెషల్ ఆఫీసర్ నర్సింహా మూర్తి వివరించారు. ఈ నెల 28న మండలంలోని కన్నగుండ్ల గ్రామం నుంచి ఈ ఫథకం ప్రారంభించి జనవరి 6 చాంప్లతండా గ్రామంతో ముగించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు సీరోల్ మండల నాలుగు గ్రామాల్లో సుమారు 11,500 కుటుంబాల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ప్రాంతానికి సంబంధిత శాఖల అధికారులు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలగకుండా దరఖాస్తులు తీసుకోవాలని దిశా నిర్ధేశం చేశామన్నారు. ప్రతి 100 కుటుంబాల వద్ద నుంచి దరఖాస్తు స్వీకరించేందుకు ఓకౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఉచితంగా అందించే ఈ దరఖాస్తు ఫారంతో పాటు ఆయా కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోను జతచేయాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పార్లమెంట్ ఎన్నికల వేళ.. రాహుల్ రెండో విడత యాత్ర

## భారత్ న్యాయ యాత్రగా నామకరణం

## జనవరి 14 నుంచి మార్చి 20 వరకు కొనసాగింపు



**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** పార్లమెంట్ ఎన్నికలు దూసుకు వస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి యాత్ర చేపట్టనున్నారు. 'భారత్ న్యాయ' పేరిట ఈసారి యాత్ర నిర్వహించ నున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి ప్రారంభించి పశ్చిమ తీరం వరకూ యాత్ర చేపట్టనున్నారు. జనవరి 14న యాత్ర ప్రారంభం కానుంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. 14రాష్ట్రాల్లో 85జిల్లాల మీదుగా ఈ యాత్ర జరగనుంది. ఈ మేకు కాంగ్రెస్ షెడ్యూల్‌ను ఖారరు చేసింది. ఈసారి యాత్రను హైబ్రిడ్ మోడ్‌లో రాహుల్ గాంధీ నిర్వహించనున్నారు. బస్ ద్వారా, అక్కడక్కడా కాలినడకన రాహుల్ భారత్ న్యాయయాత్ర సాగనుంది. ఇది రాజకీయ యాత్ర కాదని.. రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని పార్టీ ప్రతినిధి కేసీ వేణుగోపాల్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ రెండో దశ జోడో యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సారి ఈ యాత్రకు 'భారత్ న్యాయ్ యాత్ర' అనే పేరు పెట్టారు. మణిపూర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. మొత్తం 14రాష్ట్రాల్లోఈ యాత్ర కొనసాగనుంది. మార్చి 20న యాత్ర ముగియనుంది. 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. ఈ మేరకు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. 'భారత్ జోడో యాత్రలో ఎదురైన అనుభవాలతో రెండోసారి రాహుల్ గాంధీ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ సారి యువత, మహిళలతో పాటు అన్ని వర్గాలతోనూ ఆయన మాట్లాడతారు. మొత్తం 6,200 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ విరీదుగా యాత్ర సాగుతుంది. చివరకు మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈ సారి కాలినడకనే కాకుండా బస్‌లో యాత్ర కొనసాగుతుంది. గతేడాది సెప్టెంబర్ 7 న ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి మొదల్కొంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్‌లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్‌లో సాగనుంది. అంటే...కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు. ఇటీవల జరిగిన 5రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్టాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశీలనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి జోడో యాత్ర నిర్వహించనున్నారు.

## పోలింగ్ బూత్‌లపై సమీక్ష



**వరంగల్ వాయిస్, పరకాల :** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పరకాల నియోజకవర్గం పరిధిలోని ఎలక్షన్ పోలింగ్ బూత్ లు, పోలింగ్ బూత్ ల మార్పిడి, వాటికి కావలసిన మౌలిక సౌకర్యాలు, తదితర అంశాలపై బుధవారం పరకాల ఆర్డీఓ ఆఫీసులో అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ పక్షాన పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను మాదిగ పాల్గొని, పరకాల పట్టణంలోని కొన్ని పోలింగ్ బూత్ లలో కనీస సౌకర్యాలు లేనందున వాటిని అనుకూలమైన చోటకు మార్చాలని కోరారు. అలాగే వివిధ పోలింగ్ బూత్ లలో ఉన్నటువంటి కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఒకేచోటకు 8ఫారం ద్వారా మార్పిడి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డీఓ కూతురు శ్రీనివాస్, ఎలక్షన్ ఇంచార్జి డీటీ వై.విజయ లక్ష్మి, బీఎస్పీ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎల్తూరి శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త.భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు సిలువేరు రాఘవ, ఆర్డీఓ ఆఫీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదొళ్ల ముంగిట 'అభయ హస్తం'

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొడారి సంపత్



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలు అంటే ప్రాణమని, దేవుడు ఎక్కడున్నాడో తెలియదు కానీ, పేదలకు సేవ చేస్తే మాత్రం నిజంగా ఆ దేవునికి సేవ చేసినట్టేనని, మానవసేవే మాధవసేవ అని గట్టిగా నమ్మే వ్యక్తి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొడారి సంపత్ అన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. రేపటి నుండి గొప్ప శుభదినం అని, ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా నిర్భయంగా అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందే రాజకీయాలు గ్రామాల్లో ఉండాలని ఆ తర్వాత పేద ప్రజలను ఆదుకునేందుకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ పార్టీ..ఈ పార్టీ అనే పరిస్థితులను తెచ్చి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దన్నారు. నిజమైన పేద ప్రజలకు ప్రభుత్వ లబ్ధి చేకూరే విధంగా చూడలన్నారు. అక్కడక్కడ ఎవరైనా ప్రజలు నాయకుల మాటలు నమ్మి ఆ పార్టీ..ఈ పార్టీ అంటూ తిరిగినా అది ఎన్నికల వరకేనని ఎన్నికలు అయిపోయాక నిజమైన అర్హులకు పేదలకు వారు ఏ పార్టీ వారైనా సరే సంక్షేమం అందాలన్నదే ముఖ్యమంత్రి దృక్పథమని స్పష్టం చేశారు.

# ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తాం

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మున్సిపల్ వార్డులలో ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మొదలైన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 8రోజులపాటు గ్రామ వార్డు సభలను నిర్వహిస్తుండగా ఇందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ, వార్డు సభలలో ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను స్వీకరించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ సభకు ముందు రోజే ఆయా గ్రామపంచాయతీలలో గ్రామ కార్యదర్శులు, ఇతర అధికారులు దరఖాస్తు పత్రాలను ప్రజలకు అందజేస్తారని, దరఖాస్తు పత్రాలను నింపి ఆయా తేదీల్లో నిర్వహించే గ్రామ సభలలో అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలు నింపిన దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఫొటోతో జత చేసి అందించాలన్నారు. ఒకే దరఖాస్తు పత్రంలో ప్రభుత్వం ప్రకటించిన ఐదు పథకాలకు, లేదా ఏదేని పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్నారో వాటికి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. 8రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి రద్దీ, హడావుడీ లేకుండా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, అందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు స్వీకరించాలని, దరఖాస్తులో ఉన్న 5 పథకాలపై కూడా ఒకే దరఖాస్తు ద్వారా స్వీకరించాలన్నారు. సాఫీగా దరఖాస్తులు స్వీకరించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలని, టామ్ టామ్, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలిసేలా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ ఈ ప్రకటనలో వెల్లడించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థి



**వరంగల్ వాయిస్, కల్లెడ :** ఆర్డీఎఫ్ -వనిత అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్న టి.సాయి చరణ్ వరంగల్ లోని పోతన విజ్ఞాన పీఠంలో జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో జీవ నైపుణ్య విభాగంలో కథా రచన డిక్లమేషన్స్ లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో సుమారు 65 విద్యార్థులు పాల్గొనగా, సాయి చరణ్ ప్రథమ స్థానంలో నిలిచినందున కళాశాల ప్రిన్సిపల్ ఏ.జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ ఏ రాజు, ఏఓ ఏకాంబరం అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం శ్రీలత , శ్రీరామమూర్తి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్, గొర్ల అశోక్, రమేష్, అనిల్, నాగరాజు, విజయేందర్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ లో బుధవారం ప్రజాపాలన రివ్యూ మీటింగ్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయాస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అన్నారు. దరఖాస్తులను లబ్ధిదారుల నుంచి స్వీకరించాలని, ప్రతి గ్రామపంచాయతీలో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులు విధిగా ఉండి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి వసతిని కల్పించాలని, క్రమ పద్ధతిలో దరఖాస్తు స్వీకరించాలని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో తహసీల్దార్, సీఐ, ఎస్ఐ, ఎంపీఓ, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## స్వర్ణాకర్షణ కాలభైరవుడికి అభిషేకం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నర్సంపేట్ రోడ్డులోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలోని ఆవరణలో మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా స్వర్ణాకర్షణ కాలభైరవుడికి శ్రీ కనకదుర్గ మాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో పంచామృతాలు, వివిధ రకాల పండ్ల రసాలు అభిషేకాలు నిర్వహించారు. 31లీటర్ల సూరాపానంతో ఆవాహనం లోక కళ్యాణార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వరియా, సురేష్ కుమార్, పప్పు వేణు, కొప్పుల శేఖర్, జంగం ప్రభాకర్, గూడ శారద, ఆకోజు జగన్నాథ చారి, అర్చకులు గంప శ్రవణ్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని ఒకరి మృతి



**వరంగల్ వాయిస్, ములుగు :** మండలంలోని మల్లంపల్లి సమీపంలో ద్విచక్ర మీద ఇద్దరు యువకులు హనుమకొండ నుంచి ఏటూరునాగారం పోతుండగా మల్లంపల్లి గౌస్ పల్లి మధ్యలో వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇంకొకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మరొకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ కు డాక్టర్లు సిఫారసు చేశారు. మృతుడు ఏటూరునాగారం మండలం ఆకుల వారి ఘనపురం గ్రామానికి చెందిన మల్యాల అనిల్ కుమార్ గా గుర్తించారు.

# రవితేజను కొత్తగా చూస్తారు

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.




# అవును, ఉగ్రం సినిమా కథనే..

## దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి



సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు.౹ ÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.



# బార్బీ డాల్‌గా..



ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాళ్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్-కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళ్తున్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.

# గుంటూరు కారం రిలీజ్ 12ననే..

## కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.

# అర్హులందరికీ కేంద్ర సంక్షేమ పథకాలు

**వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

**గ్రేటర్‌లో ఘనంగా ప్రారంభమైన యాత్ర**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. బుధవారం హనుమకొండ చౌరస్తాలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'ను రావు పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రచార రథంలో ఎల్ఈడీ స్క్రీన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని లైవ్ లో వినిపించారు. జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతోపాటు బీజేపీ రాష్ట క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా బీజేపీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు సంభందిత అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మారుమూల గ్రామాల్లోని ప్రజలు సహా ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించడంతో పాటు అర్హులందరికీ కేంద్ర పథకాలు అందేలా చేయడమే ఈ 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'లక్ష్యం అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా సహకరించాలన్నారు. అనంతరం మన సంకల్పం - వికసిత భారత్ 2047 లో అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ నాయకులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేసి వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్లు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, జిల్లా బీజేపీ నాయకులు భరత్ గౌడ్, జైపాల్ రెడ్డి, శ్రీరాం రెడ్డి, మిద్దెల బాబు, కళ్యాణ్, అనురాధ, కస్తూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తర ద్వార దర్శనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 29వ డివిజన్ పాపయ్యపేటలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివపంచాయతన క్షేత్రం(కుంటి భద్రయ్య గుడి) లో శివ ముక్కోటి, ఆరుద్ర నక్షత్ర పర్వదిన సందర్భంగా బుదవారం ఉత్తర ద్వార దర్శనాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నాలుగున్నర గంటలకు విశేషపూజలు, స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారి విగ్రహాలకు అలంకరణ చేసి అర్చన చేశారు. ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాన్ని ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం పంచాయతనం అనగా మధ్యలో శివలింగం, విష్ణుమూర్తి, సూర్యుడు, గణపతి, బ్రమరాంబికదేవితో కలుపుకొని చుట్టూ ఉంటుందని వివరించారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయంలో స్వామి వారు దర్శనం ఇస్తారన్నారు. ఈ ఆలయ వ్యవస్థాపకుడైన కుంటి భద్రయ్య శ్రీశైలం నుంచి శివ లింగాన్ని పాపయ్యపేటకు తీసుకొని వచ్చి ప్రతిష్ట చేసినట్టుగా స్థలపురాణం చెబుతోందన్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామి వారిని అందరూ ప్రార్థిస్తారు. ఈ ఆలయంలో ప్రతిరోజు అభిషేకం, అనంతరం అన్న పూజ కార్యక్రమం భక్తుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ప్రతినెల విజయ గణపతి, సంకటహర చతుర్దశి పర్వదినాన సాయంకాలం అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. వివిధ పర్వదినాలలో మహాశివరాత్రి ఉత్సవాలు, శివ కళ్యాణం, గణపతి నవరాత్రుల ఉత్సవాలు, శ్రీరామనవమి, సుబ్రహ్మణ్య షష్టి, ప్రతిరోజు కాలవభైరవ పూజా, ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 మూడో తారీఖున శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి అష్టాదశ కలశాభిషేకం, పడిపూజ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆరుద్ర నక్షత్ర, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమంలో శ్రీరాముల సురేష్, వాసం రమేశ్ పెండ్యాల సారయ్య, సనత్ కుమార్, లక్ష్మీనరసింహసరావు, రేకుల పెల్లి దేవి, మడిపల్లి సతీష్, మిట్టపల్లి స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం అనంతరం ప్రసాదం స్వీకరించడం జరిగింది.

# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**మేయర్ గుండు సుధారాణి**

**నాలుగు ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 66 డివిజన్లలో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుదామని మేయర్ గుండు సుధారాణి ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన మంత్రి, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, కార్పొరేటర్లు అందరి సహకారంతో వరంగల్ నగరాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెడుతామన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికై మొదటిసారి కౌన్సిల్ కు హాజరైన రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజ్ లను నగర మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం కౌన్సిల్ సభను ఉద్దేశించి మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గ్రేటర్ పాలక సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండా సురేఖకు ప్రాతినిధ్యం లభించినందుకు వరంగల్ నగర ప్రజల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. 2021 - మే నెలలో ప్రస్తుత పాలక వర్గం కొలువు తీరిందని, గడిచిన రెండున్నర సంవత్సరాలలో వరంగల్ నగర అభివృద్ధి కోసం పాలక వర్గం పని చేసిందని, రానున్న రెండున్నర సంవత్సరాలలో మంత్రి, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతామని ఆశిస్తున్నానన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీగా ముందుకు వెలుతున్నదని, రానున్న రోజుల్లో ప్రతీ ఇంటికి 24 గంటలు తాగునీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కరోనా కేసులు పేరుగుతున్న సమయంలో పరిధిలోని అన్ని వార్డులలో పటిష్ఠ కార్యచరణ ప్రణాళిక ద్వారా పారిశుధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ సమగ్ర అభివృద్ధికి తన సహకారం సంపూర్ణంగా ఉంటుందని, అదేవిధంగా పరకాల నియోజకవర్గంలోని మూడు డివిజన్లు జీడబ్ల్యూఎంసీలో ఉన్నాయని, వాటి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. త్వరలో అగ్రంపాడు జాతర జరగనున్న దృష్ట్యా హైమాస్ట్ స్తంభాలకు దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.

వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్ ను కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామన్నారు. వివిధ గ్రాండ్ల కింద రావలసిన నిధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్నదని, మొట్టమొదటి ప్రాధాన్యం వరంగల్ పట్టణ సంపూర్ణ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దామని అన్నారు. భద్రకాళి చెరువులో గుర్రెపు డెక్కను తొలగించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసీలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని 13 డివిజన్ ఉన్నాయని వాటి అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని సూచించారు. అయినవోలు జాతరకు బల్దియా తరపున సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఎన్ పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తీర్మాణాలు..**

ఇద్దరు ప్రజారోగ్య కార్మికులతోపాటు అర్బన్ మలేరియా కార్మికుడు మృతి చెందగా వారి కుటుంబ పోషణకై ఒక్కొక్కరికి రూ. 1.50లక్షల ఎక్స్ గ్రేషియా కింద వారి జీవిత భాగస్వామికి చెల్లించేందుకు గ్రేటర్ ఉన్నతాధికారుల హామీ మేరకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అదే విధంగా సప్లమెంటరీ ఎజెండాగా మహానగర పాలక సంస్థ పరిధిలోని మూడు ఫిల్టర్ బెడ్ లలో 240హెచ్ పి, 215హెచ్ పి పంపులు, వ్యాక్యుమ్ పంపు మోటర్ల సెట్లకు రూ. 193.34 లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కొనుగోలు చేయుటకు ఇ-టెండర్ నిర్వహించేలా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

# మత్తు పదార్థాలపై ఉక్కు పాదం

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ వాయిస్, క్రైం :** మత్తు పదార్థాల రహిత కమిషనరేట్‌గా మార్చడమే మనందరి ప్రధాన లక్ష్యమని, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. ప్రస్తుత సంవత్సరానికి సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని బుధవారం బీమారంలోని శుభం కళ్యాణ వేదికలో నిర్వహించారు. ముందుగా అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులు, సిబ్బందికి సీపీ అభినందనలు తెలిపారు. అనంతరం పెండింగ్ లో ఉన్న కేసులకు సంబందించిన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కేసులను పూర్తి చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. వృత్తిని ద్కైవంగా భావించి పనితీరులో మరింత రాణించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. స్టేషన్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసుల పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతి భద్రతల అంశాలను పోలీస్ కమిషనర్ ప్రస్థావిస్తూ వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో మత్తు పదార్థాలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేరాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని, విజుబుల్ పోలిసింగ్ అవసరమని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, కొత్త సంవత్సరం వేడుకలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కొత్త సంవత్సర వేడుకల వేళ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం గురువారం నుంచి నిర్వహిస్తున్న ప్రజా పాలన జరిగే ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటుతో పాటు, శాంతి భద్రత సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం శాసనసభ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలకు పోలీస్ కమిషనర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారి, సీతారాం పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com